రామడుగు: గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ పాఠశాలలో బతుకమ్మ ఎత్తుకున్న చైర్మన్ వీ నరేందర్‌రెడ్డి

కరీంనగర్‌లోని అల్ఫోర్స్ డిగ్రీ కళాశాలలో వేడుకలను ప్రారంభిస్తున్న కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి

అల్ఫోర్స్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మలతో వస్తున్న విద్యార్థినులు

విద్యాలయాల్లో బతుకమ్మ సంబురాలు

కిమ్స్ కళాశాలలో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

- తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడిన మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 13: జిల్లా కేంద్రంలోని పలు కళాశాలల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ క్రమంలో విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి సంప్రదాయ పద్ధతిలో పాటలు పాడి ఆడారు. ఇందులో భాగంగా నగరంలోని అల్ఫోర్స్, అక్షయ డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాళ్లు విజయలక్ష్మి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. మంకమ్మతోటలోని శివాని డిగ్రీ, పీజీ కళాశాలలోవిద్యార్థులు బతుకమ్మలను అందంగా పేర్చి ఆడి పాడారు. ఇక్కడ ఎస్‌యూ పాలకమండలి సభ్యురాలు వంగపల్లి ఉమాదేవి–సతీశ్ కుమార్, డైరెక్టర్లు ఎర్రంశెట్టి మునీందర్, సిరిపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలోని కిమ్స్ డిగ్రీ, పీజీ, హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించగా, కళాశాల వైస్ చైర్మన్ పేర్యాల సాకేత్ రామారావు ప్రారంభించారు. వేడుకల్లో ప్రిన్సిపాళ్లు అర్జున్ రావు, అనూష్ రెడ్డి పాల్గొన్నారు. అపూర్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బతుకమ్మ వేడుకలను నగరంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో కళాశాల చైర్మన్ వేణు, డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే, వావిలాలపల్లిలోని విద్యాధరి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలను పాఠశాల చైర్మన్ జేవీఆర్ ప్రారంభించగా, డైరెక్టర్లు హరిచరణ్ రావు, మౌనిక, ప్రిన్సిపాల్ పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామడుగు, అక్టోబర్ 13: మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాల్లో విద్యా సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని బతుకమ్మ ఎత్తుకున్నారు. విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడారు. స్థానిక అక్షర, శ్రీ ప్రగతి హైస్కూల్లో బతుకమ్మ సంబురాలను విద్యార్థులు అట్టహాసంగా జరుపుకొన్నారు. రుద్రారంలోని గీతాంజలి పాఠశాలలో చిన్నారులు బతుకమ్మలను పేర్చి ఆడారు. వేడుకల్లో అక్షర హైస్కూల్ కరస్పాండెంట్ మినుకుల మునీందర్, ప్రిన్సిపాల్ రాధ, గీతాంజలి పాఠశాలలో ఎంపీటీసీ గుర్రం దేవిక– రాజశేఖర్‌గౌడ్, శ్రీ ప్రగతి హైస్కూల్లో కరస్పాండెంట్ రాధాకృష్ణ, ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, డైరెక్టర్లు ఉప్పుల శ్రీనివాస్, కాసర్ల ఆనంద్, మునీందర్ రెడ్డి, భూమయ్య, అట్ల శ్రీనివాస్‌రెడ్డి, అల్ఫోర్స్ విద్యాలయంలో ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంగాధర, అక్టోబర్ 13: మండలంలోని వివేకానంద, సురభి, నరేంద్ర పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. పాఠశాల ఆవరణలో బతుకమ్మలను పెట్టి ఆడారు. బతుకమ్మ పండుగ విశిష్టత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. వేడుకల్లో కరస్పాండెంట్లు పర్రెం లక్ష్మారెడ్డి, చిప్ప వీరేశం, గంగాధర రాజేశం, ప్రధానోపాధ్యాయులు గుడి అనంతరెడ్డి, చిప్ప నర్సయ్య, గోపాల్‌రెడ్డి, నర్సింగరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివాణి డిగ్రీ కళాశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు

ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో..

విద్యాధరి పాఠశాలలో..

గంగాధర: నరేంద్ర పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

రామడుగు: రుద్రారం లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న ఎంపీటీసీ దేవిక, విద్యార్థులు

అపూర్వ డిగ్రీ కళాశాలలో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

కురుమ సంఘం కార్యవర్గం

గంగాధర, అక్టోబర్ 13: గంగాధర మార్కెట్ కమిటీ ఆవరణలో చొప్పదండి నియోజకవర్గ స్థాయి కురుమ సంఘం సమావేశాన్ని అధ్యక్షుడు ఒగ్గు మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కురుమ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కడారి ఐలయ్య, ఉపాధ్యక్షుడిగా కడారి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కోరె గట్టయ్య, సంయుక్త కార్యదర్శులుగా పల్ల మల్లిక్, బైరి బీరయ్య, సహాయ కార్యదర్శిగా కడారి వీరమల్లు, కోశాధికారిగా దానె ఓదెలు, సలహాదారులుగా ఎనుగుల కనకయ్య, ఎలుక పెల్లి లచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా రాజన్నల బుచ్చిలింగం, దయ్యాల మహేశ్, ఎగుర్ల పోచయ్య, కడారి వీరయ్య, దయ్యాల తిరుపతి, ఏనుగుల రాజు, రాజన్నల రాజు ఎన్నికయ్యారు.

పిల్లలను సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంచాలి

కొత్తపల్లి, అక్టోబర్ 13: విరామ సమయంలో పిల్లలు సెల్‌ఫోన్ వినియోగించకుండా తల్లిదండ్రులు చూడాలని షీ టీం ఏఎస్ఐ విజయమణి సూచించారు. దసరా సెలవులను పురస్కరించుకొని చింతకుంటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఇంపాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాళ్లు ఉమా కుమారి, స్వప్న, ఉపాధ్యాయులు, అధ్యాపకులు,

కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ వెనకబాటు

కలెక్టరేట్, అక్టోబర్ 13: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ తీరుతోనే తెలంగాణ ప్రాంతం వెనుకబాటుకు గురైందని హజ్ కమిటీ సభ్యుడు, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆరోపించారు. నగరంలోని దారుసలాంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు. మైనార్టీల అభివృద్ధే లక్ష్యంగా ఎంఐఎం పని చేస్తున్నదని, వారి సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న సీఎం కేసీఆర్‌తో మైత్రిని కొనసాగిస్తూ, మద్దతు తెలుపుతున్నామని స్పష్టం చేశారు. దీనిని చూసి ఓర్వలేక టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అవాకులు, చవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచి, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. తమ పార్టీ అధినేత ఓవైసీ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఎంఐఎం నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తెలంగాణచౌక్, అక్టోబర్ 13: నగరంలోని కట్టరాంపూర్‌కు చెందిన సీపీఐ నాయకుడు బండిపెల్లి బాలరాజు ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి శుక్రవారం పరామర్శించారు. సీపీఐ నాయకులు సురేందర్‌రెడ్డి, రాజు, సదాశివ, శ్రీనివాస్, కాంత్రి ఉన్నారు.

మాజీ స్పీకర్ జన్మదిన వేడుకలు

తెలంగాణచౌక్, అక్టోబర్13: నగరంలోని వోపా కార్యాలయంలో మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వోపా గౌరవాధ్యక్షుడు వేములవాడ ద్రోణాచారి, ప్రధాన కార్యదర్శి గజ్జెల హరిహరాచారి కేక్ కట్ చేశారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

గంగాధర, అక్టోబర్ 13: రేకుర్తి కంటి దవాఖాన సౌజన్యంతో గంగాధర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్శకుర్తిలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 74 మంది గ్రామస్తులకు కంటి పరీక్షలు చేసి, ఆపరేషన్ అవసరమున్న వారిని బస్సులో రేకుర్తి కంటి దవాఖానకు తరలించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు దూలం కళ్యాణ్, శ్రీరాం శ్రావణ్, ఆల్ల విజేందర్‌రెడ్డి, గుర్రం బాపురెడ్డి, పోలు సమ్మయ్య, వేముల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

గంగాధర, అక్టోబర్ 13: దుర్గాదేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఎస్ఐ పుల్ల అభిలాష్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. ఈనెల 14వ తేదీలోగా మండపాల ఏర్పాటుకు గంగాధర పోలీస్ స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలన్నారు. దుర్గాదేవీ విగ్రహాన్ని ఏర్పాటు చేసే ప్రాంతం, నిమజ్జన తేదీ, బయలుదేరు రూట్ మ్యాప్‌ను అందజేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. అలాగే, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో ఎవరైనా దుష్ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పుల్ల అభిలాష్ హెచ్చరించారు. ఇతరులను కించపరిచేలా, రెచ్చగొట్టేలా, అవమాన పరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దని సూచించారు.